ఐదు తరాల అరుదైన కలయిక

- శతాధిక వృద్ధురాలు నరసమ్మ..
- 90మంది కుటుంబ సభ్యులతో ఆత్మీయ కలయిక

ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా ఐదు తరాలకు చెందిన 90 మందితో శతాధిక వృద్ధురాలు కుక్క నర్సమ్మ కుటుంబం సోమవారం కూసుమంచి మండలం ముత్యాలగూడెంలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంది. అరుదైన ఈ కలయిక అందరినీ ఆనందపరిచింది. వివిధ ప్రాంతాల్లో ఉన్న వారంతా.. అవ్వ రమ్మన్నదంటూ సొంత గ్రామానికి వచ్చి సందడి చేశారు.

ఐదు తరాల కుటుంబ సభ్యులతో నరసమ్మ

కూసుమంచి, జూన్ 17: ఆమె పేరు కుక్క నర్సమ్మ. వయస్సు 100 సంవత్సరాల పైనే. అందరినీ ఒకసారి కలవాలని అనుకుంది. అందరికీ కబురు పెట్టింది. అవ్వ రమ్మన్నదని.. ఎక్కడెక్కడో సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు కూడా స్వగ్రామానికి వచ్చారు. అందరినీ కళ్లారా చూసిన ఆ అవ్వ.. ఆ ఆనందంతో.. ''మీ అందరినీ ఇలా కళ్ల నిండా చూసుకునేందుకు.. నేను ఇంకా కొంతకాలం ఆరోగ్యంగానే ఉంటా...'' అంటూ, బోసి నవ్వులు చిందించింది. మండలంలోని ముత్యాలగూడెం గ్రామానికి చెందిన కుక్కు పుల్లయ్య-నరసమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు. అందరూ వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు, వ్యవసాయంలో స్థిర పడ్డారు. నరసమ్మ భర్త పుల్లయ్య కొన్నేళ్ల క్రితం మృతిచెందారు. అప్పటి నుంచి ఆమెను కుటుంబ సభ్యులు చక్కగా ఆదరిస్తున్నారు. కొడుకులు, కూతుళ్లు, మనుమలు-మనవరాళ్లు, వాళ్ల పిల్లలు.. ఇలా అందరినీ ఒక్కసారి కళ్లారా చూడాలని ఉందంటూ నరసమ్మ తన మనసులోని మాటను తన వాళ్ల వద్ద బయటపెట్టింది. ఆమెను ప్రేమించే ఆ కుటుంబీకులంతా.. ఆ ఆకాంక్షను నెరవేర్చాలనుకున్నారు. నిన్నటి సోమవారం రోజున ముత్యాలగూడెంలోని మామిడి తోట వేదికగా నరసమ్మ కుటుంబ సభ్యులు దాదాపు 90 మందితో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఆ అవ్వను అందరూ ఆత్మీయంగా పలకరించారు. ఆమె కూడా అందరినీ పేరు పేరునా పిలిచి యోగ క్షేమాలు తెలుసుకుంది. అంతా కలిసి ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. ఈ అపూర్వ సమ్మేళనాన్ని పది కాలాలపాటు పదిలంగా దాచుకుంటామంటూ ఫొటోలు దిగారు. మళ్లా ఇలా కలుసుకునే రోజు రావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేస్తూ, అవ్వ నుంచి ఆశీర్వాదాలు అందుకుని తిరుగు పయనమయ్యారు. ''బంధాలు-అనుబంధాలు పలుచబడుతున్న నేటి రోజుల్లో.. ఆత్మీయత-అనురాగం అదృశ్యమవుతున్న వర్తమాన కాలంలో.. ఇలా ఇంతమంది పిన్నలు, పెద్దలు కలుసుకోవడం.. తమ కుటుంబ మూల స్థంభం లాంటి అవ్వను గౌరవించుకోవడం.. నిజంగా గొప్ప విషయమే..!!'' అంటూ, ముత్యాలగూడెం గ్రామస్తులు ముచ్చటపడ్డారు.

నీట్ అవకతవకలపై మోదీ స్పందించాలి

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రధాని దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం, జూన్ 17 : ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ ఎంట్రన్స్‌లో అవకతవకలపై ప్రధాని మోదీ స్పందించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) ఖమ్మంజిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఖమ్మం నగరంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేశ్ మాట్లాడుతూ బీహార్‌లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయనే వార్తలు వస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(నీట్) చైర్మన్ ప్రదీప్‌కుమార్ జోషి రాజీనామా చేయాలన్నారు. లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా నాయకులు కరుణ్, కార్తీక్, మణికంఠ, విష్ణు, నరేందర్, లాల్‌పాషా, రాకేశ్, భూమిక, కావ్య, స్పందన, అఖిల, అనూష పాల్గొన్నారు.

బూడిదెంపాడులో రామాలయ వార్షికోత్సవం

వార్షికోత్సవ పూజల్లో పాల్గొన్న భక్తులు

రఘునాథపాలెం, జూన్ 16 : మండల పరిధి బూడిదెంపాడు గ్రామంలో శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులను అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి యాదగిరి, వైస్ చైర్మన్ దిరిశాల పెద్ద వెంకటేశ్వర్లు, కార్యదర్శి వల్లభనేని వెంకటప్పారావు, దాసరి హరికృష్ణ, పిట్టల మల్లయ్య, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, చిన్న మల్లయ్య, ముత్యాలు, శ్రీనివాసరావు, రాము, లక్ష్మి నర్సయ్య పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మణుగూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మాపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కునుసోత్ బాబురావు** S/o **భీమ, వయస్సు** : 94సం॥లు, **వృత్తి** : ప్రైవేటు ఉద్యోగి, **నివాసం** : ఇ.నెం.6-1-78, శేషగిరి నగర్, మణుగూరు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద మాపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్- రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, మంచుకొండ గ్రామపంచాయితీ, మంచుకొండ రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్లు : 353/ఇ/1/5, 352/ఇ, 352/ఇ/1/2, 352/ఇ/2, 353/ఇ/1/1, 353/ఇ/1/2/2, 354/ఇ/1/2/2/2, 354/ఇ/1/2, 354/ఇ/2/2, 353/ఇ/1/2/1,353/ఇ/1/2, 353/ఇ/1/3,354/ఇ/1/2/3, 353/ఇ/1/4, 352/ఇ/3/1, 352/ఇ/4, 353/ఇ/2, 354/ఇ/,354/ఇ/3, 354/ఇ/1/1, 354/ఇ/1/2, 354/ఇ/1/3, 353/ఇ/1/1, 352/ఇ/3/2, 356/ఇ/2, 352/ఇ/5, 352/ఇ/6, 352/ఇ/1, 354/ఇ, 355/ఇ/1, 356/ఇ/1, 354/ఇ మరియు 354/ఈ మిం.లే. ప్లాటు నెం.581, **డాక్యుమెంట్ నెం. : 3096/2023,** విస్తీర్ణము : 150-00 చ॥గ॥ = 125-41 చ॥మీ॥ గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : ప్లాటు నెం.564, **పడమర**: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం**: ప్లాటు నెం. 580, **దక్షిణము** : ప్లాటు నెం. 582.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మాపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బట్టా స్వామి,** S/o : **వెంకటేశ్వర్లు వయస్సు** : 33 సం॥లు, **నివాసం** : మహదేవపురం గ్రామం, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, మధిర సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, మధిర మండల రాయపట్నం రెవిన్యూ మహదేవపురం గ్రామపంచాయితీ, మహదేవపురం గ్రామములో గల 484 చ॥గ॥ విస్తీర్ణము గల స్థిరాస్తి నివేశన స్థలము మరియు ఇట్టి స్థలములో గల ఇంటి నెం. 10-92,**డాక్యుమెంట్ నెం. 1509/2024** (అసెస్మెంట్ నెం. 398) గా గల ఇంటి యొక్క ఆర్‌సిసి కట్టబడి విస్తీర్ణము : 334-75 చ॥అ॥ ఎసిసి కట్టబడి విస్తీర్ణము :283-25 చ॥అ॥ టాయ్‌లెట్స్ ఎసిసి విస్తీర్ణము : 54 చ॥అ॥ ఇట్టి ఇంటికి గల కట్టబడులు వగైరాలతో సహా గల ఆస్థికి హద్దులు : **తూర్పు:** గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణము:** కంచర్ల వెంటయ్య గారి ఇల్లు, **పడమర:** తెల్లబోయిన రవి గారి ఇల్లు, **ఉత్తరము** : బట్ట సత్యనారాయణ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మాపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ధరావత్ శాంతి,** W/o: **చందు, వయస్సు** : 52సం॥లు, **వృత్తి**:గృహిణి, **నివాసం:** ఇ.నె. 2-5, పంగిడి గ్రామం, రఘునాథపాలెం మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం రెవిన్యూ మండలము, ఈర్లపూడి రెవిన్యూ పంగిడి గ్రామపరిధిలోని, పంగిడి గ్రామము నందు గల RCC Roof House & AC Sheet Room Toilet గా గల గృహము ఖాళీ స్థల యుక్తముగా గ్రామకంఠ పరిధిలోని గల గ్రామపంచాయితీ H.No. 2-5 (Assessment No. 140)**డాక్యుమెంట్ నెం. 1830/2024,** నకు చెందిన ఖాళీ స్థల విస్తీర్ణము :227-77 చ॥గ॥ = 190-41 చ॥మీ॥ నిర్మాణ వైశాల్యము : RCC Roof House : 268-41 Sq.Fts & AC Sheet Roof Toilet : 48-14 Sq.Fts మరియు అందుగల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, శానిటరీ సహితముగా గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : ధరావత్ రాంచంద్ గారి గృహము, **పడమర** : ధరావత్ రాంచంద్ గారి ఖాళీ స్థలము, **ఉత్తరం** : రోడ్డు, **దక్షిణము** : ధరావత్ రమాలా గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మాపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కోడి భవాని,**W/o: **లింగయ్య,వయస్సు** : 45సం॥లు, **వృత్తి**:గృహిణి, **నివాసం:** ఇ.నె. 2-3, పాలేరు గ్రామం, కూసుమంచి మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, మధిర సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, మధిర మండల రాయపట్నం రెవిన్యూ మహదేవపురం గ్రామపంచాయితీ, మహదేవపురం గ్రామములో గల 484 చ॥గ॥ విస్తీర్ణము గల స్థిరాస్తి నివేశన స్థలము మరియు ఇట్టి స్థలములో గల ఇంటి నెం. 10-92,**డాక్యుమెంట్ నెం. 1509/2024** (అసెస్మెంట్ నెం. 398) గా గల ఇంటి యొక్క ఆర్‌సిసి కట్టబడి విస్తీర్ణము : 334-75 చ॥అ॥ ఎసిసి కట్టబడి విస్తీర్ణము :283-25 చ॥అ॥ టాయ్‌లెట్స్ ఎసిసి విస్తీర్ణము : 54 చ॥అ॥ ఇట్టి ఇంటికి గల కట్టబడులు వగైరాలతో సహా గల ఆస్థికి హద్దులు : **తూర్పు:** గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణము:** కంచర్ల వెంటయ్య గారి ఇల్లు, **పడమర:** తెల్లబోయిన రవి గారి ఇల్లు, **ఉత్తరము** : బట్ట సత్యనారాయణ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు మాపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తడికమల్ల అరుణ,** W/o : **రమేష్ (లేటు), వయస్సు** : 36 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : 3-85, పాపటపల్లి గ్రామము, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, రఘునాథపాలెం మండల పరిధిలోని, రఘునాథపాలెం గ్రామ పంచాయితి పరిధిలోని, రఘునాథపాలెం గ్రామ రెవిన్యూ సర్వే నెం. 400/ఇ1 మరియు 400/ఇ3 మిం.లే. ఖాళీ స్థలము ప్లాట్ నెం. 53 పార్టు, మరియు 86పార్టు విస్తీర్ణం. 143.19 చ॥గ॥లు లేక తత్సమానం. 119.72 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 837/2024** గల అట్టి విక్రయాస్తికి హద్దులు : **తూర్పు:** ప్లాటు నెం. 53 పార్టు, **పడమర** : ప్లాటు నెం. 86 పార్టు, **ఉత్తరం** : 30 అడుగుల వెడల్పు గల ప్రహాజుడు రోడ్డు, **దక్షిణం** : ప్లాటు నెం. 54 మరియు 85.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఆడబిడ్డలకు అండగా 'అంకుర'

నూతన దంపతులు, గర్భిణులకు రాయితీ

డాక్టర్ చల్లగుళ్ల రాకేష్

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రాకేష్

ఖమ్మం సిటీ, జూన్ 17 : ఖమ్మం నగరంలోని 'అంకుర' ఆసుపత్రి ఆడబిడ్డలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని నిర్వాహకులు డాక్టర్ చల్లగుళ్ల రాకేష్ అన్నారు. నగరంలోని గొరిల్లా పార్క్ కన్వెన్షన్ సమీపంలోకి మార్చిన తర్వాత హైదరాబాద్‌కు దీటుగా సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన నూతన భవనంలో, వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం తొలిసారిగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆడవారికి అందించే వైద్యసేవల్లో తమవంతు సాయంగా అనేక రాయితీలు కల్పిస్తూ వస్తున్నామన్నారు. పెండ్లి అయిన వారు మొదట రూ.5 వేలు డిపాజిట్ చేసుకుంటే మహిళ గర్భందాల్చిన నాటినుంచి ప్రసవం జరిగే వరకు అన్నిరకాల టెస్టుల్లో ప్రత్యేక డిస్కౌంట్ ఉంటుందని తెలిపారు. ఎన్టీ, టిఫ్సా, గ్రోత్ స్కాన్‌తోపాటు ఉచితంగా ఎనస్తీషియా సేవలను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. గైనిక్ కన్సల్టేషన్‌ను కలిపి మెటర్నిటీ ప్యాకేజీగా ఏర్పాటుచేసి రాయితీలతో తమ వద్దకు వచ్చేవారికి ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నామన్నారు. ప్రసవం అనంతరం ఒకసారి బేబీకి ఉచిత కన్సల్టేషన్, జీరో వ్యాక్సిన్లలో 50శాతం, వెల్ బేబీ ఇన్వెస్టిగేషన్‌లో 50శాతం, డెలివరీ డిశ్చార్జి బిల్లులో కూడా రాయితీ ఇస్తామన్నారు. ఉమెన్ వెల్నెస్‌కు సంబంధించి మూడు ప్యాకేజీలను ప్రకటించారు. వైద్యరంగంలో అపార అనుభవం కలిగిన తమ సేవల కోసం జులై 31వ తేదీలోపు రిజిస్టర్ చేయించుకోవాలని డాక్టర్ రాకేష్ సూచించారు. సమావేశంలో ఆసుపత్రి వైద్యులు శ్వేత యుదిష్ఠిర్, నీలకుర్తి జోస్న, బొప్పడి కల్పన, కందుకూరి సాయి ప్రసన్న పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలకు 'ప్రజావాణి'తో పరిష్కారం

కూసుమంచి: ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఏడీఈ కోక్యానాయక్

ముదిగొండ: ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఏడీఈ

కూసుమంచి, జూన్ 17: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికగా 'విద్యుత్ ప్రజావాణి'ని ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో కూసుమంచి ఏడీఈ కోక్యా నాయక్ చెప్పారు. కూసుమంచి విద్యుత్ సబ్ డివిజన్‌లో సోమవారం 'విద్యుత్ ప్రజావాణి'ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఇక నుంచి ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతే.. విద్యుత్ శాఖనే తిరిగి ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఈ విషయంలో దళారీలకు ఏమాత్రం ప్రమేయం ఉండదని స్పష్టం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయిస్తామంటూ దళారులు ఎవరైనా డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయాలని కోరారు. ఇప్పటికే సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ చెల్లింపులు 75 శాతం వరకు ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయని చెప్పారు. వినియోగదారులంతా ఆన్‌లైన్‌లోనే (ఫోన్ పే / గూగుల్ పే) ద్వారా బిల్లులు చెల్లించాలని కోరారు. సబ్ స్టేషన్‌లో ఈ కార్యక్రమాన్ని ఏఈ గ్రేసీ సుజన్ నిర్వహించారు.

ముదిగొండలో..

ముదిగొండ, జూన్ 17: విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో ఏడీఈ భీమ్ సింగ్ నిర్వహించారు. మండలలోని ఏడీఏ, ఏఈ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లి టౌన్, జూన్ 17: సత్తుపల్లిలో సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని డీఈఈ ఎల్.రాములు నిర్వహించారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం..

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇస్తున్న టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) బాధ్యులు

ఖమ్మం, జూన్ 16: రాష్ట్రంలోని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇండ్ల స్థలాల కేటాయింపు తదితర సమస్యలపై సోమవారం టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు డిప్యూటీ సీఎంకు ఖమ్మంలో వినతిపత్రం ఇచ్చారు. దీనికి ఆయన స్పందిస్తూ.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని, తమది మాటల ప్రభుత్వం కాదని అన్నారు.

రేపు టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) సమావేశం

ఖమ్మం, జూన్ 16: టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఉమ్మడి విస్తృత స్థాయి సమావేశాన్ని బుధవారం నగరంలోని డీపీఆర్‌సీ భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీసాగర్, ఉపాధ్యక్షుడు రమేశ్ హజారే పాల్గొంటారని పేర్కొన్నారు.

బక్రీద్ ప్రార్థనలు

చింతకాని: లచ్చగూడెంలో ప్రార్థనలు

కూసుమంచి: నేలకొండపల్లిలో..

పెనుబల్లి: వీ.ఎం.బంజర సప్తపదిలో..

వైరా రూరల్: వైరాలో..

రఘునాథపాలెం : పాండురంగాపురం మసీదులో..

వేంసూరు: ఈద్గాలో..

అటవీ ప్రాంతాల్లో అధికారుల పర్యటన

అటవీప్రాంతాలను పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు

ఎర్రుపాలెం, జూన్ 17: అటవీశాఖ పరిధిలోని ప్రాంతాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ నేపథ్యంలో, మండలంలో అటవీశాఖ అధికారులు సోమవారం పర్యటించారు. భీమవరం, అయ్యవారిగూడెం గ్రామాల్లోని ఇందిరమ్మ చెరువును, జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలోని అర్చన్ పార్క్‌ను, గట్లగౌరవరం, సత్యనారాయణపురం గ్రామాల సమీపంలోగల గుబ్బల మంగమ్మ గుడిని పరిశీలించారు. వీటి వివరాలతో డిప్యూటీ సీఎంకు నివేదిక ఇస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారి సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్, ఫారెస్ట్ డివిజన్ అధికారి మంజుల, మధిర ఫారెస్ట్ రేంజర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

సహాధ్యాయికి మిత్రుల సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

కూసుమంచి, జూన్ 17: మండలంలోని మల్లేపల్లిలో 2004-2005 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు.. క్యాన్సర్‌తో చనిపోయిన తమ సహాధ్యాయి కాకర్ల వీరస్వామి కుటుంబానికి అండగా నిలిచారు. రూ.28వేలను సోమవారం అందించారు. అప్పటి హెచ్ఎం శేషగిరిరావు, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, పూర్వ విద్యార్థులు బాణోత్ రవి, నరేశ్, కార్తీక్, వీరన్న, వినోద్, వీరబాబు, ఆరిఫ్, అనిల్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

చెక్కులు అందిస్త